నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

గురువారం, 01 ఫిబ్రవరి, 2024
పేజీలు - 4



# సీనన్న ఇంటికి.. ఎమ్మెల్యే మేఘారెడ్డి

## మున్సిపల్ చైర్మన్ పీఠంపై ఆశలు

## క్షేత్రస్థాయిలో పావులు కదుపుతున్న శ్రీనివాస్ గౌడ్

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి జనవరి 31:** వనపర్తి మున్సిపల్ చైర్మన్ పీఠంపై కాంగ్రెస్ సీనియర్ నేత బండారు శ్రీనివాస్ గౌడ్ గురిపెట్టారు. 40 ఏళ్లుగా అధికారం ఉన్నా లేకపోయినా కాంగ్రెస్ పార్టీనే నమ్ముకుని పార్టీ ప్రతిష్టను పెంచేందుకు విశేషంగా కృషి చేశారు.

వివరాలు 2లో




- పంచాయతీలలో ప్రత్యేకాధికారుల పాలన
- లోక్‌సభ ఎన్నికల తరువాతే పంచాయతీ ఎన్నికలు
- హైకోర్టును ఆశ్రయించిన సర్పంచ్‌లు
- స్టే ఇవ్వడానికి నిరాకరించిన న్యాయస్థానం

2లో

# ముగిసిన సర్పంచ్‌ల.. అధికారం



సర్పంచ్‌ల పదవీకాలం ముగిసింది. రాష్ట్రంలో 12769 గ్రామ పంచాయతీలున్నాయి. ఇప్పటి నుంచి మళ్లీ ఎన్నికలు జరిగే వరకు గ్రామాలలో ప్రజా పాలన ఉండదు. గురువారం నుంచి ప్రజాపాలన స్థానంలో గ్రామ పంచాయతీలలో ప్రత్యేకాధికారుల పాలన మొదలు కానున్నది. *– హైదరాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)*

# రక్తహీనతతో నిండుగర్భిణి



## ఆదివాసి నిండు గర్భిణి తన శరీరంలో ప్రస్తుతం 1.9% మాత్రమే..?

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్, జనవరి 31:** చెంచుల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నామని చెప్పుకొస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం ఆదివాసి చెంచు బిడ్డలకు అందరిని ద్రాక్ష లాగానే మిగిలిపోతుందని కేవన్పిఎస్ జిల్లా నాయకులు ముద్దు నూరి లక్ష్మీనారాయణ అన్నారు.

2లో..



# రక్తహీనతతో నిండు గర్భిణి

- ఆదివాసి నిండు గర్భిణి తన శరీరంలో ప్రస్తుతం 1.9% మాత్రమే..?
- ఆ బిడ్డ ప్రస్తుతం ఆరు నెలల గర్భవతి
- నల్లమల్ల లోతట్టు ఏజెన్సీ చెంచుపెంటల్లో ప్రభుత్వ వైద్యుల పర్యవేక్షణ లోపం.....
- పేదల పాలిట ఆర్డిటి సేవలు...
- ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ ఆసుపత్రిలో నిమ్మల బయమ్మకు ప్రథమ చికిత్స...
- సంబంధిత అధికారుల దృష్టికి కేవన్ పిఎస్ నాయకులు ముద్దునూరి లక్ష్మీనారాయణ అధికారుల దృష్టికి
- మెరుగైన చికిత్స కోసం జిల్లా కేంద్రానికి తరలింపు....

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్, జనవరి 31:** చెంచుల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నామని చెప్పుకొస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం ఆదివాసి చెంచు బిడ్డలకు అందరిని ద్రాక్ష లాగానే మిగిలిపోతుందని కేవన్పిఎస్ జిల్లా నాయకులు ముద్దు నూరి లక్ష్మీనారాయణ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల్ల ఏజెన్సీ లోతట్టు ప్రాంతంలోని లింగాల మండలం రాంపూర్ చెంచుపెంట కు చెందిన నిమ్మల బయమ్మ ప్రస్తుతం ఆరు నెలల గర్భవతి.. ఈ అడవి ఆడబిడ్డకు పూర్తిగా రక్తహీనత లోపం స్పష్టంగా కనిపిస్తుంది. సోమవారం అచ్చంపేట ఓ వైద్య కేంద్రంలో రక్త పరీక్షలు చేయించగా 2.5% మాత్రమే రక్తం ఉండగా తిరిగి మంగళవారం ఎటు తోచని స్థితిలో ఆందోళన చెందుతూ రాంపూర్ పెంటకు వెళ్లేందుకు



సిద్ధమవుతుండగా కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా నాయకులు ముద్దు నూరి లక్ష్మీనారాయణ కల్పించుకొని వారికి నచ్చచెప్పి ఆ గర్భిణీ స్త్రీని మానవతా దృక్పథంతో వైద్య కేంద్రంలో చేర్పించడం జరిగింది. వైద్యులు గర్భిణీ స్త్రీ బయమ్మకు రక్త పరీక్షలు చేయగా ప్రస్తుతం తన శరీరంలో 1.9% మాత్రమే రక్తం ఉన్నదని చాలా ప్రమాద స్థితిలో ఉందని వైద్యులు తెలిపారు. బుధవారం అక్కడ ప్రథమ చికిత్స వైద్య సేవలు అందించారు.

**ఆదివాసి గర్భిణీకి మెరుగైన వైద్యం అందించాలి..**

నిమ్మల బయమ్మ ఆరోగ్య విషయంపై కే ఎన్ పి ఎస్ ప్రజాసంఘాల నాయకుడు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.....ఆ గిరిజన మహిళకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ లాల్, జిల్లా డిటిడిఓ అధికారి కమలాకర్ రెడ్డి దృష్టికి ఫోను ద్వారా తీసుకెళ్లి పూర్తి ఆరోగ్య రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ప్రథమ చికిత్స అనంతరం బాధితురాలి నిమ్మల బయమ్మను ఆర్డిటి అంబులెన్స్ ద్వారా జిల్లా కేంద్రానికి తరలించారు. వారి వద్ద చిల్లి గవ్వలేకపోవడంతో దారి ఖర్చులకోసం ఆర్ డి టి సంస్థ బయమ్మ ను చేర్చుకొని కొంత ఖర్చులతో మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రానికి పంపించారు.

**సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం.....**

ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గర్భిణీ స్త్రీలతో పాటు ఇతర వైద్య సేవలు అందించడంలో సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో అవుతున్నారని పలువురు చెంచు పెద్దలు, ప్రజా సంఘాల నాయకులు చెందారని విమర్శలు చేస్తున్నారు. గర్భిణీ స్త్రీ బాధితురాలు నిమ్మల బయమ్మ మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీల పరీక్షల నిమిత్తం వైద్య అధికారులు అందించే నెలవారీ పరీక్షల కార్డు కూడా ఇవ్వలేదని, గత మూడు నెల క్రితం ఆశా వర్కర్లు కొన్ని మందులు ఇచ్చి, ఆరోగ్య పరిస్థితిపై ఎక్కడ పరీక్షలు చేయలేదని బాధితురాలు వాపోయింది. ఇప్పటికే సహజంగా రెండు కాన్పులు జరిగాయని, మూడో కాన్పుకు ఆరు నెలలు నిండాయని బోరున విలపిస్తూ తెలిపింది. బాధితురాలి పరిస్థితిని చూస్తే పలువురు చలించి పోయారు. సంబంధిత వైద్య అధికారులు చెంచు పెంటలలో వైద్య సేవలు అందిస్తున్నామని ప్రగడపాలు, కాకి లెక్కలకు మాత్రమే పరిమితమయ్యారని ఆరోపిస్తున్నారు. నామమాత్రంగా చెంచుపేటలో వైద్య సేవలు అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న విధంగా వైద్య సేవలు అంతంత మాత్రంగానే అందుతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**చెంచుల పాలిట ఆర్ డి టి సేవలు.... అమోహం...**

ఆదివాసి చెంచుపేటలో నివసిస్తున్న చెంచులు రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి వారిది. ఏదైనా ఆపద వస్తే ఆర్డిటిని నమ్ముకొని మన్ననూర్లో ఉన్న హాస్పిటల్ కు వచ్చి ఆరోగ్యపరంగా వైద్య సేవలు అందుపుచ్చుకుంటున్నారు. ఇంకా వారి పరిస్థితి తీవ్రస్థాయిలో ఉంటే మెరుగైన వైద్యం కోసం చెంచుల కు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్వయంగా అంబులెన్స్ ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం కోసం హాస్పిటల్ లో అడ్మిట్ చేసి వారి ఖర్చులకోసం డబ్బులు కూడా ఇచ్చి అక్కున చేర్చుకుంటుందని పలువురు చెంచు పెద్దలు ప్రశంసలు కురిపిస్తున్నారు. మా పాలిట ఒక వరంగా ఆర్డిటి సేవలు అందుతున్నాయని చెంచులు తెలిపారు. ప్రభుత్వాలు చేయలేని పని ఆర్డిటి సంస్థ చెంచులను అక్కున చేర్చుకుంటుందంటున్నరు.

## ప్రమాదానికి గురైన కార్మికులకి కేంద్ర కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ ద్వారా ఎక్స్గ్రేషియా



**మహబూబాబాద్,(నేటి ఫోకస్ న్యూస్)జనవరి 31:** అసంఘటిత రంగాల్లో పనిచేస్తూ ఈ- శ్రమ్ పోర్టల్ లో పేరు నమోదు చేసుకుని ప్రమాదవశాత్తు చనిపోయినా, శాశ్వత అంగ- వైకల్యం పొందిన అసంఘటిత రంగ కార్మికులకి కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఎక్స్గ్రేషియా అందిస్తున్నదని జిల్లా కార్మిక శాఖ కమిషనర్ జగదీష్ నేడు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన క్రింద 26/08/2021 నుంచి 31/03/2022 మధ్య ఈ-శ్రమ్ పోర్టల్ లో పేరు నమోదు చేసుకొని ప్రమాదవశాత్తు చనిపోయినా (లేక) శాశ్వత అంగ వైకల్యం పొందిన అసంఘటిత కార్మికుల నామినిలకు / కార్మికులకి ఏక్స్ గ్రేషియా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నదని మరణించిన కార్మికుల నామినులకు 2 లక్షలు, అంగ వైకల్యం పొందిన కార్మికులకి రూ. 1లక్ష అందిస్తుంది. కావున మహబూబాబాద్ జిల్లాలోని అర్హులయిన అసంఘటిత కార్మికులు తేది. 12/02/2024 సాయంత్రం 5 గం.లలోపు ధరఖాస్తు తో పాటు మరణం ధ్రువపత్రం, ఆధార్, ఈ శ్రమ్ కార్డ్ ఎఫ్ ఐ ఆర్ పంచనామా పోస్టుమార్టం రిపోర్ట్ నామిని, బ్యాంక్ అకౌంట్ వివరాలు జతచేసి సహాయక కార్మిక కమీషనర్ కార్యాలయం, ఎఫ్ -24, ఐడి ఓసి కాంప్లెక్స్ లో అందచేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## చేకూరి వెంకటేశ్వరరావు మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న నాయకులు

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్ ఎర్రుపాలెం జనవరి 31:** ఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామంలో గురువారం నాడు, అనారోగ్యంగా మృతి చెందిన చేకూరి వెంకటేశ్వరావు మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ మేకల రమేష్, కార్యక్రమంలో చేకూరు వెంకటరావు, చేకూరి నాగేశ్వరావు, వెంకటాపురం టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు బొగ్గుల సత్యనారాయణ రెడ్డి ,జంగ శ్రీనివాసరెడ్డి ,కంటూ వీరాంజనేయులు ,ఆవుల అప్పారావు ,చేప పుల్లారావు ,తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.



## సీనన్న ఇంటికి ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస యాదవ్ జగత్పల్లి జనవరి 31:** వనపర్తి మున్సిపల్ చైర్మన్ పీఠంపై కాంగ్రెస్ సీనియర్ నేత బండారు శ్రీనివాస్ గౌడ్ గురిపెట్టారు. 40 ఏళ్లుగా అధికారం ఉన్నా లేకపోయినా కాంగ్రెస్ పార్టీనే నమ్ముకుని పార్టీ ప్రతిష్టను పెంచేందుకు విశేషంగా కృషి చేశారు. ఈ క్రమంలోనే చిన్నారెడ్డికి సన్నిహితుడిగా ఓ పక్క మెలుగుతూనే మరోపక్క మేఘా రెడ్డి గెలుపుకు తనదైన వ్యూహంతో ముందుకు కదిలారు. రాజకీయంగా అపార అనుభవం ఉన్న శ్రీనివాస్ గౌడ్ రాకను జీర్ణించుకోలేని కొందరు ఎమ్మెల్యే మేఘా రెడ్డి వర్గీయులు శ్రీనివాస్ గౌడ్ ప్రాధాన్యతను ఎమ్మెల్యే దగ్గర పార్టీలో కూడా తగ్గించేలా వ్యవహరిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో తీవ్ర మనోవేదనకు లోనయినప్పటికీ పార్టీ కార్యక్రమాలను ఎక్కడ వీడకుండా ముందుకు సాగుతుండడంతో మంగళవారం ఎమ్మెల్యే మేఘారెడ్డి శ్రీనివాస్ గౌడ్ ఇంటికి వెళ్లి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ భేటీలో ఇరువురు ప్రస్తుత రాజకీయాల గురించి చర్చించడంతోపాటుగా పార్టీ అభ్యున్నతికి మరింత ముందుకు సాగాలని ఎమ్మెల్యే మేఘా రెడ్డి సీనియర్ నేత శ్రీనివాస్ గౌడ్ కు సూచించారు. మునిసిపల్ చైర్మన్ పీఠంపై గురిపెట్టిన శ్రీనివాస్ గౌడ్ ఇప్పటికే వార్డుల వారీగా క్షేత్రస్థాయిలో తన అనుచర గణాన్ని తట్టి లేపుతుండడంతో పాటు ఎమ్మెల్యే మేఘారెడ్డి అనూహ్యంగా ఆయన ఇంటికి రావడంతో తన క్యాడర్కు మరింత బలాన్ని చేకూర్చినట్లయింది. ఏది ఏమైనప్పటికీ కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తగా, నాయకుడిగా, మాజీ మార్కెట్ చైర్మన్ గా, పీసీసీ మాజీ సభ్యుడిగా అనేక హోదాల్లో తనదైన ముద్ర వేసి నిరుపేదలు, కుల, ప్రజా సంఘాల నాయకులకు హితోదికంగా సాయం అందించే శ్రీనివాస్ గౌడ్ తన సేవా దృక్పథాన్ని మరింత విస్తృతం చేసి ప్రజల్లోకి వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఇందుకు అవసరమైనప్పుడు మాజీ మంత్రి చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మెగా రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డిల మార్గదేశకత్వంలో ముందుకు వెళ్లాలని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## ముగిసిన సర్పంచ్‌ల అధికారం




**హైదరాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 31:** సర్పంచ్‌ల పదవీకాలం ముగిసింది. రాష్ట్రంలో 12769 గ్రామ పంచాయతీలున్నాయి. ఇప్పటి నుంచి మళ్లీ ఎన్నికలు జరిగే వరకు గ్రామాలలో ప్రజా పాలన ఉండదు. గురువారం నుంచి ప్రజాపాలన స్థానంలో గ్రామ పంచాయతీలలో ప్రత్యేకాధికారుల పాలన మొదలు కానున్నది. ఇప్పటికే పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ అన్ని గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించింది. గురువారం నుంచి సర్పంచ్ లంతా మాజీలు అవుతారు. పదవీకాలం ముగుస్తుండంతో సర్పంచ్‌లు తమ పదవీకాలాన్ని పొడిగించాలని హైకోర్టును ఆశ్రయించారు. ప్రత్యేక అధికారులను నియమించకుండా సకాలంలో ఎన్నికలు నిర్వహించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఎన్నికలు నిర్వహించడం కుదరకపోతే తమ పదవీకాలాన్ని పొడిగించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు. ప్రత్యేక అధికారుల నియామకంపై స్టే ఇవ్వాలని హైకోర్టుకు విన్నవించారు. సర్పంచ్‌లు వేసిన పిటిషన్‌ను విచారించిన హైకోర్టు స్టే ఇవ్వడానికి నిరాకరించింది. తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. దీంతో ప్రత్యేక అధికారుల నియామకానికి అడ్డంకులు తొలగిపోయాయి. మళ్లీ పంచాయతీ ఎన్నికలు జరిగే దాకా గ్రామాల్లో అభివృద్ధి, సాధారణ పాలన విధులన్నింటినీ ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఫిబ్రవరి 3న ప్రత్యేక అధికారుల పాలన, వేసవిలో తాగునీటి సరఫరా, రోడ్లకు మరమ్మతులు వంటి అంశాలపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డీ సీతక్క, ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించనున్నారు.

# గ్రామపంచాయతి భవనాల శిలఫలకాలను ధ్వంసం చేయడం హేయమైనది

**నేటి ఫోకస్ న్యూస్ మిర్యాలగూడ జనవరి : 31** మిర్యాలగూడ మండలములో నిన్న అనగా 30-1-2024 నాడు నిర్మాణం పూర్తి చేసుకున్నమూడు గ్రామాలు చింతపల్లి, తక్కెళ్ళపహాడ్ తండ, హట్యా తండ గ్రామ పంచాయతిల భవనాలను నేను ప్రస్తుత జడ్పీటీసి హెూదా లో గౌరవ మండల ఎంపీపీతో కలిసి ప్రోటోకాల్ ను పాటిస్తూ, ఎక్కడ కుడా నియమ నిభందనలను ఉల్లఘించకుండా ప్రారంభించడం జరిగింది. ప్రస్తుత మ్మెల్యేని సంబందిత అధికారులతో, స్థానిక సర్పంచ్ లతో పలుమార్లు ప్రారంబానికి ఆహ్వానించిన స్పందించలేదు. ఈ కార్యక్రమానికి రావటానికి ఇష్టం లేనట్లు వ్యవహరించారు. సర్పంచ్ల పదవి కాలం ఫిబ్రవరి 2వ తేదీతో ముగుస్తుంది. మరి సర్పంచ్ ఎంతో వ్యయ ప్రయాసకోర్చి బిల్లులు సరైన సమయములో రాక పోయినప్పటికి వారి హయాములో భవన నిర్మాణం జరిగి ప్రారంబించుకోవాలనే కాంక్షతో చేస్తే మ్మెల్యే అట్టి అంశాన్ని దాటే వేసే దోరణిని చేయడం హేయమైన విషయం గా పరిగణిస్తున్నాం. మేము



ప్రోటోకాల్ ప్రకారం ప్రారంబించిన భవన శిలాఫలకాన్ని 24 గంటలు గడవక ముందే అదికార పార్టీ నాయకులూ పగులగొట్టడం మంచి పద్ధతి కాదు మేము దీనిని ఖండిస్తున్నాము. అధికారములో ఉన్నప్పుడు హుందాతనంగా వ్యవహరించాలి కాని ఇటువంటి పనులు చేసి అవహేళన, అబాసుపాలు కాకూడదని హెచ్చరిస్తున్నాము. అదికారము ఎప్పుడు శాస్వతం కాదు అది పాలకులు గమనించాలి అని కోరుతున్నాము. అదే విదముగా మ్మెల్యే క్యాంప్ ఆఫీస్ శంకుస్థాపన శిలాఫలకాన్ని కుడా తొలగించి నేటికి పెట్టలేదు. ప్రారంభ శిలాఫలకం అనేది ఎవరు ఉన్న అది గుర్తుగా చిహ్నంగా ఉంటుంది. కనీస అవగాహనా లేకుండా ఇటువంటి చర్యలకు పాల్పడం మంచిది కాదని తెలియజేస్తున్నాను. కావున వెంటనే వారు క్షమాపణ చెప్పాలి, పోలీసు అధికారులు కుడా వెంటనే చర్యలు తీసుకోవాలి ముున్మందు ఇటువంటివి జరగకుండా చూడాలని కోరుతున్నాను.

# చిత్తడి నేలల పరిరక్షణతోనే భవిష్యత్ తరాల మనుగడ: మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 31:** జీవ వైవిధ్యానికి ఆలవాలంగా నిలిచే చిత్తడి నేలలను పరిరక్షించుకోకపోతే భవిష్యత్ తరాలు ప్రమాదంలో పడతాయని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హెచ్చరించారు. చిత్తడి నేలల పరిరక్షణకు సమర్థవంతమైన కార్యాచరణను అమలుచేయాల్సిన అత్యవసర పరిస్థితి నెలకొందన్నారు. తెలంగాణలోని చిత్తడి నేలల పరిరక్షణ, చిత్తడి నేలలను గుర్తింపు తదితర అంశాలకు సంబంధించి బుధవారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని అటవీ, పర్యావరణ మంత్రిత్వశాఖ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో స్టేట్ వెట్ ల్యాండ్స్ అథారిటీ ఛైర్మన్ సమీక్షా సమావేశంలో కొండా సురేఖ మాట్లాడారు. మన రాష్ట్రంలో ఎన్నో రకాల మొక్కలు, పక్షులు, జంతువులకు ఆవాసంగా నిలుస్తున్న చిత్తడి నేలలను గుర్తించి, వాటి పరిక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. సహజంగా, కాలువల ప్రవాహంతో, మనుషుల ప్రమేయంతో ఏర్పడిన చిత్తడి నేలలను గుర్తించడంతో పాటు వాటి పరిరక్షకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాల్సి ఉందని మంత్రి సూచించారు. రాష్ట్రంలోన విస్తరించి ఉన్న చిత్తడి నేలలకు సంబంధించిన వివరాలను అధికారులు మంత్రికి వివరించారు. సమీక్షా



సమావేశంలో పాల్గొన్న శాఖలు సమన్వయంతో వ్యవహరించి చిత్తడి నేలలకు సంబంధించిన వివరాలను సేకరించాలని ఆదేశించారు. ఒక్కొక్క శాఖ నుంచి నోడల్ అధికారి ఈ వివరాలను చిత్తడి నేలల గుర్తింపు కోసం ఏర్పాటు చేసిన ఎక్స్ పర్ట్ కమిటీకి సమర్పించాలని సూచించారు. ఎక్స్ పర్ట్ కమిటీ తమకు అందిన సమాచారం నుంచి చిత్తడి నేలల గుర్తింపుకు సంబంధించిన మార్గనిర్దేశకాలతో పాటు, క్షేత్రస్థాయిలో పర్యటించి చిత్తడి నేలలను గుర్తిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. తద్వారా చిత్తడి నేలలుగా గుర్తించిన వాటిని సంరక్షించేందుకు ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జీవ వైవిధ్యాన్ని పరరక్షించేందుకు చిత్తడి నేలల గుర్తింపు వీలు కల్పిస్తుందని తెలిపారు. 'రామ్ సర్ ఒప్పందం'లోని ప్రమాణాలకు అనుగుణంగా భారతదేశంలో 75 సైట్లు ఉండగా, తెలంగాణలో ఒక్క సైట్ నూ గుర్తించపోవడం విచారించాల్సిన విషయమని అన్నారు. గత ప్రభుత్వం ఈ దిశగా చర్యలు చేపట్టకపోవడం శోచనీయమని అన్నారు. 'రామ్ సర్' ప్రమాణాలకు అనుగుణంగా తెలంగాణలో మూడు నాలుగు సైట్లు గుర్తించే అవకాశాలున్నాయని అధికారులు ప్రస్తావించగా, ఆ దిశగా చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను సూచించారు. చిత్తడి నేలల గుర్తింపుకు సంబంధించిన కార్యాచరణలో వేగం పెంచి వీలైనంత త్వరగా నివేదికను సమర్పించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అటవీ, పర్యావరణ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాణీ ప్రసాద్, రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, పిసిసిఎఫ్ ఆర్.ఎం.డోబ్రియాల్, అటవీ, పర్యావరణ శాఖ అడిషనల్ సెక్రటరీ, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మెడికల్ ప్లాంట్ బోర్డ్ సోని బాల దేవి తదితర ఉన్నతాధికారులతో పాటు అటవీ, పర్యావరణం, నీటిపారుదల, పంచాయతీ రాజ్, రెవెన్యూ, ఫిషరీస్, టూరిజం శాఖలకు చెందిన పలువురు అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ప్రజాలహరి పత్రిక సీనియర్ జర్నలిస్ట్ భౌతికాయానికి నివాళులర్పించిన నల్లబోతు భాస్కర్ రావు

**నేటి ఫోకస్ న్యూస్ మిర్యాలగూడ జనవరి : 31 :** పట్టణం రెడ్డికాలనీ వాసులు ప్రజాలహరి సీనియర్ జర్నలిస్టు నందిబట్ల జనార్ధన శర్మ అనారోగ్య సమస్యలతో బాధ పడుతూ నిన్న సాయంత్రం తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు రెడ్డికాలనీ లోని వారి నివాసానికి చేరుకొని జనార్ధన శర్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట మాజీ నల్లగొండ జిల్లా రైతు బందు సమితి అధ్యక్షులు చింతరెడ్డీ శ్రీనివాస్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు మోసిన్ ఆలీ, మిర్యాలగూడ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, బి.ఆర్.ఏస్ నాయకులు ఎం.డీ ఖాదర్, ఇరుగు వెంకటయ్య, చిరుమామిళ్ల వేణు గోపాల్, తదితరులు పాల్గొన్నారు.





# ప్రమాద భీమా చెక్కులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే

**నేటి ఫోకస్ న్యూస్ మిర్యాలగూడ జనవరి : 31** బి.ఆర్.ఎస్ నాయకులు, చిట్యాల గ్రామ సర్పంచ్ బొమ్మరబోయిన నాగెంద్రమ్మ భర్త బొమ్మరబోయిన రామారావు ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించగా వారికి బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ద్వారా మంజూరు అయిన 2 లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు వైదేహి టౌన్షిప్ లోగల బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం నందు నాగెంద్రమ్మకి అందజేశారు. అనంతరం దామరచర్ల మండల కేంద్రానికి చెందిన బైరం నరేష్ విద్యుదాఘాతంతో మరణించగా వారి కుటుంబీకులకు 2 లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, నల్లగొండ జిల్లా మాజీ రైతు బందు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ ఉపాఅధ్యక్షులు బాసాని గిరి పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న జడ్పిటిసి

**ఉమ్మడి అమ్రాబాద్ మండల ప్రతినిధి ( నేటి ఫోకస్ న్యూస్) జనవరి 31:** అమ్రాబాద్ మండలం ఈదుల బావి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిక్కుడు అనుదీప్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ అమ్రాబాద్ మండల జడ్పీటీసీ డాక్టర్ అనురాధ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆక్రమణదారులపై కఠినచర్యలు తీసుకోవాలి



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,జనవరి 31:** బోనకల్ కలకోట దళితవాడలో అక్రమంగా ఇళ్ల స్థలాలను ఆక్రమిస్తున్న ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో తహసీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ కు వినతి పత్రాన్ని సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి యంగల అనందరావులు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1960 సంవత్సరంలో మదిర తాలుకాలో తుఫాన్ కారణంగా చెరుపు లోతట్టు ప్రాంతంలో ఉన్నంటువంటి కలకోట దళితవాడను మెరక ప్రాంతానికి తీసుకురావడం కోసం అప్పటి నాయకులు తూము ప్రకాశరావు, పైడిపల్లి వెంకటేశ్వరరావు, యంగల రాములు ఎనలేని కృషి చేశారన్నారు. అప్పటి నాయకులు కృషికి 24 ఎకరాలలో 364 ఇళ్లస్థలాలను అప్పటి ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఆ తర్వాత ఇళ్లస్థలాలలో కలిగిన సమస్యలపై పలుమార్లు ఆనాటి తహసీల్దార్కు విన్నవించడం జరిగిందన్నారు. కొంతమంది రాజకీయ ముసుగులో ఆక్రమణదారులు అడ్డదారిలో తప్పుడు పత్రాలను సృష్టించి సామాన్యులను వేధింపులకు గురిచేస్తూ, గ్రామంలో ఘర్షణ వాతావరణాన్ని సృష్టింస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి అకిన పవన్, సిపిఐ నాయకులు మాతంగి జనార్ధర్రావు,మాతంగి రాములు, యంగల కృష్ణ, యంగల సంతోషం తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ జోడో యాత్రను ఏ శక్తి ఆపలేదు

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 31:** దేశ సంక్షేమం కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన జోడో న్యాయ యాత్రను అడ్డుకోవాలని చూడటం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల,పట్టణ అధ్యక్షులు సుంచు సంతోష్, సోమ రాజశేఖర్ లు అన్నారు. పశ్చిమ బెంగాల్ లో జోడోయాత్రను కొనసాగిస్తున్న రాహుల్ గాంధీ వాహనాలపై బిజెపి గుండాల దాడిని నిరసిస్తూ బుధవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య తో కలిసి వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ ప్రజల కోసం పోరాటం చేస్తున్నారని బెదిరింపులు, తాటాకు చప్పుళ్ళకు భయపడ పోరన్నారు. బిజెపి నాయకులు జోడోయాత్రను అడ్డుకోవాలని కాంగ్రెస్ జెండాలు, బ్యానర్లు ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. ఇది రాహుల్ గాంధీ వ్యక్తిగత యాత్ర కాదని, దేశ ప్రజలకు బిజెపి నుంచి విముక్తి కలిగించడం కోసం చేస్తున్న యాత్ర అని స్పష్టం చేశారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిపోతామని ఇలాంటి కార్యక్రమాలకు బిజెపి నాయకులు పాల్గొనడం సిగ్గుచేటన్నారు.




తదితరులు పాల్గొన్నారు. జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ను గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేస్తారని ఇలాంటి కుట్రలు పన్నుతున్నారన్నారు. బిజెపి మతం కులం పేరుతో ప్రజలను రెచ్చగొడుతుందన్నారు. రూ 1200 కు గ్యాస్ పెంచి పేద ప్రజలపై భారం పెట్టిందన్నారు. దేశానికి అభివృద్ధి చేయాలనే ఉద్దేశం బిజెపి నేతలకు లేదని విమర్శించారు. జోడో యాత్రకు అడుగడుగునా అడ్డంకులు కల్పిస్తున్న బిజెపికి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తగురీతిలో ప్రజలు బుద్ధి చెప్తారని హెచ్చరించారు.అనంతరం తెలంగాణ సాంస్కృతిక విప్లవం ప్రజా యుద్ధ నౌక గద్దర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చెవిటి సధాకర్, ధరావత్ సోమన్న, మెరుగు మల్లేశం గౌడ్,బి. వెంకన్న యాదవ్, ధర్మారపు మహేందర్,బసన బోయిన రాజేష్ యాదవ్, తూర్పాటి రాంబాబు, దేవుడు నాయక్ రవి నాయక్, ఎలగందుల శ్రీనివాస్, జలగం వెంకన్న, కారుపాటి లక్ష్మయ్య, ఈదునూరి అనిల్ పాల్గొన్నారు.

# సర్పంచ్, ఉపసర్పంచ్ పాలకవర్గానికి వీడ్కోలు

**(నేటి ఫోకస్ న్యూస్) సంగారెడ్డి:** జిల్లా అందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలం లోని అన్నీ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్లు వార్డమెంబర్లు పదవికాలం జనవరి 31 వ తారీకుతో ముగుస్తుంది కావున బుధవారం రాయికోడ్ లోని పంచాయతీ కార్యలయంలో పంచాయతీ పాలకవర్గంని మండల అధికారులు శాలువాలు పూలమాలలతో గనంగా సన్మాంచి వీడ్కోలు పల్కడం జరిగింది ఈ సందర్భంగా వివిధ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులను పంచాయతీ సిబ్బంది ని కూడా సన్మా%శీ%చారు సర్పంచ్ ఖేదారినాథ్ మాట్లాడుతూ అధికారం చెప్పంటినుంచి మ పాలకవర్గం సభ్యులు పంచాయతీ కార్యదర్శియులు ప్రజల సహకారంతో గ్రామం లో ఉన్న సమస్యలను తీర్చడం జరిగిందిఅని గ్రామ అభివృద్ధి లో మాకు సహకరించిన అందరికి పేరు పేరు న ధన్యవాదములు తెలిపారు %ఎజూంశీ% వెంకటేశం మాట్లాడుతు 5 సంవత్సరాలనుండి సర్పంచులు ఉపసర్పంచ్ లు వార్మెంబర్లు సిబ్బంది గ్రామ అభివృద్ధి కార్యక్రమంలు చేయడం జరిగిందిఅని బుధవారం వారి పదవికాలం ముగియానున్న డమ%శీ%తో ఇక నుండి ఎన్నికలు జరిగే వరకు కొత్త పాలకవర్గం ఏర్పడే వరకు అన్నీ గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ పంచాయతీ కార్యదర్శులు పాలనా కొనసాగుతుందని తెలిపారు ఈ కార్యక్రమం లో



సర్పంచ్ ఖేదారినాథ్ పటేల్ ఉపసర్పంచ్ రామకృష్ణ మరియు వార్డ్ మెంబర్లు ఎంపీడీఓ వెంకటేశం %ఖుజూశీ% రామ కిషన్ నర్సింలు ఈసీ విష్ణు జూనియర్అసిటెంట్ శ్యామ్ అధికారులు గ్రామ కార్యదర్శి గోవిందు పలు గ్రామ పంచాయతీ కార్యదర్శులు పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**• ట్రాఫిక్ ఎస్ఐ మోహన్**

**మిర్యాలగూడ జనవరి 31 (నేటి ఫోకస్ న్యూస్):** ట్రాఫిక్ నిబంధనలను పాటించిన ప్రయాణికులకు సహకరించాలని ట్రాఫిక్ ఎస్.ఐ మోహన్ అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని వీధి వ్యాపారులు, చెప్పుల షాపు, పూల కొట్టు నిర్వాహకులను ట్రాఫిక్ స్టేషన్ కి పిలిపించి వారు మాట్లాడుతూ రోడ్డు వెడల్పు జరుగుతున్న కారణంగా ప్రయాణికులకు, వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్ వెడల్పు పూర్తి అయ్యేంతవరకు తోపుడుబండ్లను రోడ్లమీదకి తీసుకురావద్దు అని పూల కొట్టు యజమానులు, చెప్పుల షాపు వారు రోడ్ల మీదికి డబ్బాలను పెట్టవద్దన్నారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమించినట్లయితే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్.ఐ వెంట నాగరాజు, క్రాంతి కుమార్, కిరణ్, అక్రమ్, మనోహర్ రెడ్డి, లింగా రెడ్డి, క్రాంతి వున్నారు.



## జయశంకర్ సార్ ఆశయ సాధనకు కృషి

**• ట్రస్ట్ ఛైర్మెన్ జయశంకర్**



**నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్..:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బుధవారం రోజున రిజిస్ట్రేషన్ కార్యాలయంలో తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ ట్రస్టు పేరు పైన రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది, దీనిలో భాగంగా ట్రస్ట్ కమిటీ ఎన్నుకోవడం జరిగింది, ట్రస్ట్ చైర్మన్ వంగూరి జయశంకర్, వైస్ చైర్మన్ సంతోషి, సెక్రెటరీ దన్నోజి అరవింద్ చారి, కోశాధికారి,కాకునూరు మహేష్, కరుణాకర్, మోహన్, మహేష్ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ వంగూరు జయశంకర్ మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సిద్ధాంతాలతో ముందుకు వెళుతూ పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని ట్రస్టుకు మంచి పేరు తీసుకువెచ్చే విధంగా పనిచేస్తామని దీనికే అన్ని సామాజిక వర్గాలు సంపూర్ణంగా మద్దతు ఇస్తూ అందరి ఆశీర్వాదంతో ట్రస్ట్ ముందు కొనసాగాలని అన్నారు.

## బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పి)

## మండల కమిటీ ఎన్నిక



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్ ముదిగొండ జనవరి 31:** బహుజన్ సమాజ్ పార్టీ ముదిగొండ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ముదిగొండ మండల కేంద్రంలో మధిర అసెంబ్లీ ఇంచార్జ్ పల్లె పోగు విజయ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు బుర్ర ఉపేంద్ర సాహూ పాల్గొని మాట్లాడుతూ... బహుజనులకు రాజ్యాధికారం ఒక బీఎస్పీ తోనే సాధ్యమని అన్నారు. 90 % గా ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీ.సీ. మైనారిటీలను ఆధిపత్య అగ్రకుల పార్టీలైన కాంగ్రెస్ బి.ఆర్. ఎస్., బిజెపి మరియు కమ్యూనిస్టు పార్టీలు ప్రజలను మోసం చేస్తూ ఏ పథకాలు అమలు చేయకుండా నిత్యం బహుజనుల సంపదను దోచుకుంటున్నాయని అన్నారు. అధికారమే పరమావధిగా కుల, మత, ప్రాంతాలవారీగా విభజిస్తూ నిరంకుశ పాలన సాగిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం ప్రజల బాగోగులు కాకుండా కేవలం రెండు కులాలు వారి ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడం కోసమే జిల్లాలో రాజకీయాలు చేస్తున్నాయని అన్నారు. కావున కార్యకర్తలు రాబోవు రోజుల్లో పార్టీని పార్లమెంట్, ఎం. ఎల్. సి. స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో పార్టీ సత్తా చాటాలని అన్నారు.ముదిగొండ మండల అధ్యక్షుడిగా నెమలి శ్రీకాంత్ నియామకం. ఈ సమావేశం అనంతరం ముదిగొండ మండల అధ్యక్షుడిగా ముదిగొండ మండలం గోకినేపల్లి గ్రామానికి చెందిన నెమలి శ్రీకాంత్ ని నియామకం చేశారు.ఈ సమావేశం లో జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకుపల్లి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు, జిల్లా కార్యదర్శి పల్లె పొంగు విజయకుమార్, బంక వీరభద్రం, మాధవరావు, అశోక్, చేకూరి ఉపేందర్, శరత్ కుమార్, నాగరాజు, సురేందర్, అబ్రహం, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.